గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు-దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర ఆషాఢ శు॥ ౧౦ శనివారము. (౯ జులై ౧౯౨౭) { సంచిక ౧౯.

మొగలు ప్రభుత్వము

(బి. ఆర్. రావుగారు)

(౧)

మొగలు సామ్రాజ్య చరిత్రమునకు వెలిది మే యున్నది. అక్బరు చక్రవర్తి నాటనుండి ఔరంగజేబు కీర్తికాయుడగువరకు మొగలు ప్రభుత్వము చ్చస్థితి యందుండెను. అక్బరు వింధ్యపర్వతములకు ఉత్తర భాగముననున్న ప్రదేశమును జయించి, ఆ భాగమును జిల్లాలు, తాలూకాలుగ భాగించి సమర్థులగు నుద్యోగుల నియమించెను. షేర్షాసూరి బందోబస్తు పద్ధతి ననుసరించి, తోడరమల్ సహాయమున భూమి శిస్తువసూలు చేయుటకేర్పాట్లు గావించెను. అక్బరు చక్రవర్తి నాటిన పునాదుల పైననే నేడు బ్రిటిషు ప్రభుత్వము వారు భారత దేశమును పాలించుచున్నారు. దేశీయ రాజులు ఆ విధానమునే అనుకరించిరి. శివాజీ కూడ మొదట మొగలు రాజ్యాంగ విధానమునందున్న పార్సీ భాష పేర్లనే యుపయోగించెను. పిమ్మట సంస్కృత పదముల నుపయోగించి హిందూ ప్రభుత్వముగ మార్చెను. కనుక మొగలు చక్రవర్తుల రాజ్యాంగ విధానము తెలిసికొనుట ముఖ్యము.

*మొగలు ప్రభుత్వము గూర్చి వివరములు తెలిసికొనుటకు పూర్వము ప్రభుత్వోద్దేశములు విశదీకరింపవలసియున్నది. మొగలు ప్రభుత్వము సైనిక ప్రభుత్వమని చెప్పవచ్చును. ముసల్మానులలో రాజు దేశమునకును, మతమునకును, అధ్యక్షుడు. రాజు పన్నులు వసూలు చేయుటయు, ప్రజా రక్షణమును, ప్రభుత్వ ధర్మమని తలంచువారు. ప్రజలకు విద్య గఱపుట రాజు ధర్మముగాదు. ౧౮౭౦ ము వఱకు ఇంగ్లండులో నున్నట్టుల ప్రజలే ఈ భారము వహించవలసి యుండిరి. హిందూ మహమ్మదీయులు విద్యావిషయమునను, పరిశ్రమల విషయమునను, శ్రద్ధవహించి సహాయము చేయుట రాజుయొక్క మతధర్మముగాను, స్వకార్యముగాను దలంచుచుండిరి. ఈ రీతి ప్రభుత్వముయొక్క ఉద్దేశము సంకుచితముగ నుండెను.

ఈ రాజ్యాంగ విధానము చక్రవర్తుల వంశముయొక్క పద్ధతులపైన యేర్పడెను. మొగలు సామ్రాజ్య స్థాపకుడగు బాబరు తురుష్క దేశీయుడు. అతడు ఆ రాజ్యాంగ పద్ధతులను మొదట ప్రవేశపెట్టెను. అక్బరు కొన్ని భారత దేశ పద్ధతులు మిళితము చేసెను. అందుచే మొగలు ప్రభుత్వవిధానము రెండు విధానముల కలయికయనవచ్చును. మతవిధానము, పన్నుల పద్ధతి, రాజ్య విభజనము, అధికారుల బిరుదులు, మొదలగునవియన్నియు విదేశముల నుండి తేబడినవే. అయినను స్థానిక హిందూ పద్ధతులను విసర్జించలేదు. గ్రామములయందు భారతీయ పద్ధతులే ఆచరణయందుండెను.

మొగలు ప్రభుత్వము సైనిక ప్రభుత్వమని చెప్పబడినదిగదా. తురుష్కుల పద్ధతి యిచటనే నెలకొనియుండెను. ఈ ప్రభుత్వముయొక్క ప్రతి అధికారియు సైన్యమునందు చేరవలయును. అతనికి ప్రతిఫలముగ "మన్సబ్" నొసంగబడుచుండెను. ప్రధానమంత్రి మొదలుకొని గుమాస్తా వఱకుండువారును మన్సబుదారులే, అనగా సైన్యమునందు చేరియున్నవారే. వీరికి "జాగీరు"లు వేతనములిచ్చువారు.

భూమిశిస్తు, ఇతరపన్నులు హిందూ దేశ పద్ధతి ప్రకారమే వసూలు చేయబడుచుండెను. ప్రభుత్వమే పరిశ్రమల పోషించుచుండెను. తయారయిన వస్తువులంగొని నూతన వానికా ర్డను లొసంగబడుచుండెను. ఇంతియ కాక చక్రవర్తి సంవత్సరమునకు రెండు సారులు ప్రతి మన్సబుదారునకు "ఖిలత్" అను ఉడుపులు యిచ్చువాడు. ఇవి ఆయాయుద్యోగుల అధికారమును బట్టి విలువగలిగి యుండెను. చక్రవర్తి జన్మదినము నాడు కూడ ఈరీతి అమూల్య వస్త్రములు ఉద్యోగులు బహుమతులొందుచుండిరి. అందువలన ప్రభుత్వమునకు ఎన్నియో కోట్ల రూపాయల విలువ వస్త్రములు ప్రతి సంవత్సరము గావలసియుండెను.

మొగలు చక్రవర్తుల పరిపాలనము నిరంకుశ ప్రభుత్వమని చెప్పవలయును. చక్రవర్తియే ముఖ్యాధికారి. దండయాత్రలు దప్ప యితర వ్యవహారములలో "కాగజీరాజ్" కాగితపు ప్రభుత్వము అని చెప్పిన తప్పుకానేరదు. ఉద్యోగులు వ్రాయవలసిన విషయము లెన్నియో యుండెను.

ప్రస్తుతకాలమున ప్రతి నాగరికత ప్రభుత్వము "లాఅర్డరుల సంరక్షణ" ప్రభుత్వము యొక్క ముఖ్యధర్మముగ దలంచుచున్నది. మొగలు ప్రభుత్వమునందీ యేర్పాటులు లేకుండెను. విదేశీయుల దండయాత్రనుండియు దేశమునందలి అల్లరులనుండియు, ప్రజలను రక్షించుచుండెను. గ్రామములందు చౌకిదారులుండిరి. ఈ చౌకీదారులపైన తాలూకాలకు ఫౌజ్దారులుండిరి. వీరు స్వల్ప తగవులుగూర్చి శ్రద్ధవహించకుండిరి. న్యాయ విచక్షణ యందు చక్రవర్తి స్వయముగ దర్బారుజేసి అభియోగముల విచారించి తీర్పుచెప్పువాడు. రాష్ట్రీయ ప్రభుత్వము సుబేదారులును, దివానుల వాస్తగత్తమై యుండెను. సుబేదారు తాను ఆప్రాంతమునకు రాజుగనే తలంచువాడు. ప్రభుత్వము ప్రజలయొక్క మతి, సాంఘిక, ఆర్థిక విషయముల గూర్చి జోక్యము కలిగించుకొనకుండెను. ప్రజలీవిషయముల స్వయముగ ప్రయత్నము సలుపవలసియుండెను.

పైన జేర్కొనిన ముఖ్య విషయముల గూర్చిన వివరములు ముందు వ్యాసములలో విశదీకరించుటకు ప్రయత్నించెదను.

ఆంధ్ర టేలరింగు మార్టు

(కుట్టుపని దుకాణము)

అరగ్రి కామకోటి రెసిడెన్సి బజారు

కత్తిరింపునందును, కుట్టుపని యందును, నిపుణులని ప్రసిద్ధికెక్కిన కందుల వెంకయ్యగారను వారు, రెసిడెన్సి బజారులో పెద్దచావడీ వెనక సడకుపైన, పై పేరుతో నొక దుకాణమును స్థాపించి కొందరు పనివాండ్రను నియమించి సాధారణముగా కుట్టుపనులయందు జనులకు గలుగుచున్న ఇబ్బందులను తొలగింప సమకట్టినారు. వాయిదా ప్రకారము సరిగా పని పూర్తిచేసి ఇచ్చుటయేగాక, వీరి రేట్లు మిక్కిలి సరసముగా నుండునని చెప్పుచున్నారు. ఇంతియెగాక వీరు ఆంధ్ర భాషాభిమాన ప్రేరితులై పాతిక సంవత్సరమునుండి, నడుపుచున్న ఉత్తమ విద్యా సంస్థయగు, శ్రీకృష్ణ దేవరాయల ఆంధ్రభాషా నిలయమునకు, తమకువచ్చు ఆదాయములో నూటికి ఐదు రూపాయల చొప్పునిచ్చి భాషా నిలయాభివృద్ధికి తోడ్పడుటకు వాగ్దానము గావించియున్నారు. పనివాండ్రయందు ఇట్టి యుత్సాహము, భాషోద్యమముల యందు, ఎంతయు ప్రోత్సాహ కరముగా నుండునని వేరే చెప్పనక్కరలేదు. ఈ సంగతులను దెలుపు ప్రకటనా పత్రము దుకాణమునందు వ్రేలాడ గట్టబడి యుండును. ఇంతియేగాక అర్డరు బుక్కుగూడ నుంచబడును. జమాఖర్చును దెలుపు రిజిష్టరులు సక్రమముగా నుంచబడును. భాషానిలయ సభ్యులు లెక్కలను పరిశోధింపవచ్చును. కనుక నిలయపు సభ్యులును, కార్యనిర్వాహకులును, ఈ నూతనోత్సాహ జనితమగు ఉద్యమమును జయప్రదముగా కొనసాగించుటకు తోడ్పడినచో, ఆంధ్ర సోదరునికిని, నిలయాభివృద్ధికిని, సహాయము చేసిన వారగుదురు. ఆంధ్రులెల్లరును ఆంధ్ర టేలరింగు మార్టుయందు తమకు సహజముగా గలుగు అభిమానమును కార్యరూపమున జూపెదరని విశ్వసించుచున్నాము. పై విలాసమునకు కార్డు వ్రాసిన గుమాస్తాలు పంపబడుదురు.

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయము

కార్యదర్శిగారి అభిప్రాయము

మ. రా. రా. కంగుల వెంకయ్యగారికి

అయ్యా,

మీరాలు చేసిన నిలయము పయలు త్వర గాను, చక్కగాను చేసి ఇచ్చుటను జూచి నేను చాల సంతోషించితిని. మీరు కానుకగా "ఆంధ్రకేసరి గుమాస్తా" అను పేరిట చాల సంతోషముతో మీ వంటి పనివారలు ఆంధ్రోద్యమము నందును, ఆంధ్ర భాషా నిలయము నందును, అభిమానము గలిగియుండుట ఆంధ్రుల భాషాభివృద్ధి సూచకము. మీరు రాబోవు ఆదాయములో నూటికి ౫ రూపాయిలు చొప్పున నిలయమునకు దానము చేయుచుండుటకు వాగ్దానము చేసినందుకు నిలయపక్షమున మీ కృతజ్ఞతను తెల్లడిచేయు చున్నారు. అందమైన వస్తువులను చురుకుగా తయారు చేయించి పేరుపొందిన మీ "గుమాస్తా" ను సర్వాంధ్రులును ముఖ్యముగా శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయ సభ్యులును తమ యవసరములకై యుపయోగించి రెండు విధముల లాభమును బొందెదరని నమ్ము చున్నాను.

ఇట్లు విధేయుడు,

బూర్గుల రామకృష్ణారావు బి.ఏ. ఎల్.ఎల్.బి.

గౌరవ కార్యదర్శి

ప్రకటన

ఇందు మూలముగ సర్వజనులకు తెలియ పరుచుట యేమనగా నా తల్లిగారు మ. రా. శ్రీ. మంగు జగన్నాథరావు రంగారావు వకీలుగార్లకు ముఖ్త్యారునామ అంయిచ్చి దాదాపు యెనిమిది సంవత్సరములయినది. తేది ౧౦వ తీరు ౯౯ ఫ. నాడు నంబరు (౨౧౮) గ యుత్తరము ద్వారా నా వ్యవహార విషయములగూర్చి తెలుపుటకై లేఖ వ్రాసితిని. అద్దాని జవాబు కొరకు ౮ దివసముల గడ విచ్చబడినను నేటికిని వారు జవాబు వ్రాయలేదు. వారి యెనిమిది సంవత్సరములలో చేసినట్టి కార్యములకు నేను బాధ్యుడను కాజాలను. ముందువారికి నా పక్షమున యే వ్యవహారములు చేయుటకు హక్కుండబోదు. సర్కారు వారలకును, సాహుకారులు వగైరాలకును, ఇందుమూలముగ తెలియజేయుచున్నాను నేటినుండి వారి ముఖ్త్యారునామా రద్దుచేయబడుచున్నది.

ఇదివరలో సంవత్సరము క్రిందట యొక ఆవసీ సులానామ మేము వ్రాసుకొనియుంటిమి. కాని అందుగల అంశములు సంశయాస్పదములుగా నుండుటచే నా కిష్టములేదని వ్రాసుకన్న యెనిమిదిరోజులలోనె తెలిపితిని నేటినుండి వారికిగల ముఖ్త్యారునామా రద్దుచేయబడినదని తెలుపుచున్నాను.

ఇట్లు

[illegible]

భారతీయులు: మహమ్మదీయులు

(ఉమర్ అలీషా కవిగారు)

ఈ భరతఖండమున ప్రస్తుతము నానాజాతులు నివసించు చున్నను నిందు ముఖ్యముగ భారతీయులు ముసల్మానులకే ప్రాముఖ్యము గలదు ఇందు భారతీయులు ౨౨ కోట్లును మహమ్మదీయులు ౮ కోట్లునున్నారు దీనినిబట్టి హిందువుల సంఖ్య పెద్దదిగ కనుపించు చున్నది


కాని భారతీయులు ముసల్మానులట్టి భిన్న జాతులుగ వసువచున్నారో భారతీయులలోగల సంతెశాఖలంతకన్న నెక్కుడు భేదభావములతో జేవ్పడుచున్నవి పంచములు భారతీయుల లోనికే వచ్చుచున్నారు కాని దాదాపు ౬ కోట్ల జనసంఖ్యగల వీరును మహమ్మదీయ జనసంఖ్యతో పోల్పదగి యున్నారు వీరికిని పేరునకు హిందువులనుకొను నితర వర్గముల వారికిని పెట్టి సంబంధమును నైకమత్యమును సగుపడదు బ్రాహ్మణుల తెగకన్న బ్రాహ్మణేతరుల తెగ వేలుగ నెన్నబడుచున్నది శైవులు, వైష్ణవులు, రసపుత్రులు, క్షత్రియులు, వైశ్యులు, వేరలు, కాపులు, కమ్మవారు ఈ ప్రకారము ౨౨ కోట్ల భారతీయులు చీలకలై జాతీయతను గోల్పోయి యున్నారు లేనిచో భారత భూమి యన్నియుగ బాటులకు పాల్పడి యుండదు

ఇంక ౭ కోట్ల మహమ్మదీయులలో షియా సున్నీలను కొన్ని భేదములున్నను ఇన్నియవాంతర ప్రత్యవాయములు లేవు మతమునకన్న చతుస్సముద్రముద్రిత మహీమండల మహారాజ్యాధిపత్యమధికమని భావించరు టర్కీలోని కమాల్ పాషా సంస్కారప్రియులైనను మరొకవిధముగ నల్లఘించినవి కావు ప్రస్తుతము యుభయజాతులును జాతీయతను గోల్పోయి యున్నవి జాతీయత యనునెది యెగము చేయు కొను స్థితిలోగూడ లేనటలో నతిశయోక్తిలేదు జాతీయత (Nationality) యన తనజాతిని తానొక సిపాయిగబోయి చంపకుండుటకే యగును ఆ రహస్యము మన భారతదేశ మెరుంగదు కావున నె పరదేశస్థుల దాడికి భగ్నమైపోవు చుండుట తలపించుచున్నది. మనపసిపాయి మనలను జంపుటను జంపుచున్నాడు ఇదే పరదేశీయులు కనిపెట్టిన (Weekness) అవాసన యిక్కడ వసించు మహమ్మదీయు లభేను పోలేవది కావునసే ఖిలాఫతు నెత్తిత్తేయు సందర్భమున కమాల్ పాషా భారత మహమ్మదీయుల నెత్తిపాడచినాడు.

ఏదెట్లు లైనను మొత్తము మీద భారతీయుల కన్న మహమ్మదీయులలో కొంత ఐకమత్యము గలదని వీరి నెదిరించుటకు తగిన బలము దృష్టాంతరముననైన నుండుట ఆవశ్యకమని యేదోవిధముగ నైన జాతీయత నెలకొల్పుటుచిరమని అజప్రాయాదులు హిందూ సంఘటనాది యుద్యమములు లేవదీసినట్టు కనుపించుచున్నది. ఏ యుద్యమమైనను గవ్య ప్రాసమునకు జేరిన భాగుగనే యుండును కాని నూతన ప్రయత్నము వలన లాభము లేదు మహాత్ముని యుద్యమమునకు ఫలసిద్ధి రానిదే దానికి స్వస్తి చెప్పి తిరిగి యేదోయొక క్రొత్త పుంతకు లేవదీసిన నది ప్రజాసామాన్యమున కవగాహనమగునటకు పుణ్యకాలము కొంచెమును కడతేరదో పోవును పాయుచునున్న బ్రిటిషు ప్రభుత్వమువలనపడును నగిబోట్లు పృచ్ఛసేయుటకు నిరుతీరకలేదు గాని నాగపూరులోని విచ్చుకత్తుల సంగమునలోకించుటకు పుతూహల పడుచున్నాను జలియనువాలా బాగులోని వధలకు పాట్లపై ప్రాకించిన కిగనకర్మములకు కన్నులు మున్ను చేయుచున్నారు కాని విపద్వీను లో రామరాజు సేనమున నిల్చిన మానవతుల వంటి యుద్ధములయిన దలపెట్టు వు కైలువాగిను ట్రాజడీ కర్పూర పరాగమువలె విమానస పీఠమునుండి లేచియే పోయినది. మాతృదేశ దాస్యవిముక్తి యొక గంటరాటమువద్ద కాదున్నదని యెలుగెత్తి యెచ్చి చెప్పినను కొలువబరని వారు మెసపొటోమియా వారు ప్రాణములు సమర్పించి వచ్చిరు ఆహా! యింకేమి గత్యంతరము. వీరికిరత్యము ఇంక జాతీయతయొక్కడున్నది ఏయుద్యమమునకు ఫలసిద్ధియు యున్నది గక్షేమ్ముని వలె నరచుట తక్కనేమి మార్గాంతర మగుపడదు

గీ॥ ఈశ్వరునిగుడిగంట వాయించినావు
ప్రార్థనపుసేవలోజేసి వచ్చినావు
కులములన్నియొక్కటిగా జె తెలిసికొన్న
కలిసిపోమ్ము సంగులున్నట్లు కలిసినట్లు

డీషేన్ గారి గృహౌషధశాల



ఇందు విద్యుచ్ఛక్తిచే తయారు చేయబడిన రసౌషధములు గలవు వీనివలన ఒక ఔషధశాలచే కలుగు లాభము పొంద వచ్చును. వీనిని అవసరమును బట్టి మిశ్రమము చేసినా, ఒకటిగనో ఉపయోగించిన ఏ వ్యాధి అయినను కొన్ని మోతాదులవలననే తప్పుటగను చాల మట్టుకు ఒక మోతాదు వలనే గుణము కలుగును మామూలుగ రోగములకు ఒకటి రెండు మోతాదులు సరిపోవును ఇట్టి ఔషధము ప్రతివాని జీవితావసరములలో నొకటి గాదగియున్నది కనుక ఒక పాకెటు కొని మీ యింటి యందుంచుకొనుడు వెల రు ౧-౮-౦ మాత్రమే జిల్లాలయందు ఏజంట్లు కావలయును.

పి. పి. రాజ్ అండు కో.

నెం, ౨౪ స్టేషన్ రోడ్డు, నాంపల్లి హైదరాబాదు (దక్కన్)

హైదరాబాదు కేంద్ర సహకార సంఘము

వాణిజ్య పరిశ్రమ, వ్యవసాయ శాఖాధ్యక్షులగు బి. ఎ. కాలిన్సు గారొసంగిన అభిప్రాయము.

నేను పై సంఘముయొక్క కార్యాలయమును ౨౧ వ మేనాడు దర్శించితిని. నా వెంట సహకార సంఘముల రిజిస్ట్రారుగారును, హైదరాబాదు సంఘముల సహాయ రిజిస్ట్రారుగారును, ఉండిరి. అచట మేము గౌరవ కార్యదర్శులగు బహదుర్ హాసన్ గారిని కలిసికొంటిమి. వారు నేనడిగిన విషయములన్నియు తెలిపిరి.

ఈ సంఘమునందు రెండువిధముల సభ్యులుగలరు. వ్యక్తులును, సంఘములును. ప్రస్తుతము ౪౭౨ గురు వ్యక్తిసభ్యులును, ౫౧ సంఘములును గలవు. సంఘోద్దేశములు వ్యాపింపజేయుటకు సభ్యుల సంఖ్య హెచ్చుటయవసరము. ఈ యుద్యమమును వ్యాపింపజేయుటకును, విద్యాశాఖాధ్యక్షులతోడి సోదరులకు సహాయ మొసంగుటకును, ప్రతి సంఘము ఈ కేంద్ర సంఘమునందు చేరవలయును. సంఘమునందు తగిన నిధి యున్ననే సంఘోద్దేశములు నెరవేరును. కనుక రిజిస్ట్రారుగారును, వారి సహాయులును రాబోవు సెప్టెంబరు నెల వఱకు సంఘ వ్యాపనమునకై కృషి సలిపెదరని నమ్ముచున్నాను.


సంఘాదాయము చందాలు, విరాళములు, ప్రభుత్వమువారి గ్రాంటు, అను మూడు విధములుగ గలవు. గ్రాంటు సంవత్సరమునకు పదివేల రూపాయల చొప్పున రెండు సంవత్సరముల కొఱకు ప్రభుత్వ వారంగీకరించి యున్నారు. ఈ సంవత్సరము గ్రాంటు యింకను నివ్వబడలేదు. సంఘముయొక్క అవసరములు తీరుచున్నవి. ప్రభుత్వము వారికి ముందు సంఘమువారికి వసూలగుచున్న మొత్తముకన్న రెండింతల ధనము రెండు మూడుసంవత్సరములకు గ్రాంటుగ అంగీకరింపవలయును. అయిన నీవిషయము జాగ్రత్తగా ఆలోచింపవలసి యున్నది; ప్రభుత్వ సహాయము తగు యుపయోగమునకు వచ్చినట్లు జూడవలయును.

కార్యాలయ భవనము తగు ప్రదేశమునందే యున్నది. సంఘముయొక్క అవసరములు కూడ పూర్తి యగుచున్నవి. సంవత్సర వ్యయము మొత్తము నాలుగువేల రూపాయలు, పత్రికావ్యయము మూడువేలు. సుమారు రెండువేలు శిక్షణా తరగతి కొఱకవసరమయి యున్నవి. గ్రంథాలయము గూర్చి ప్రయత్నము జరుగలేదు. ముందు దీనికై కృషి సలుప వలయును. ప్రభుత్వము వారు గ్రాంటు హెచ్చించునట్లు కృషిసలుపవలయును.

హైదరాబాదు నందు సహకారోద్యమము వ్యాపించుటకు గాను ప్రభుత్వ కార్యాలయము లందలి యుద్యోగులకును, ఇతర సంఘముల వారికిని శిక్షణ నొసగ వలయును. భావి కాలమున నట్టి తరగతులయందు శిక్షణ పొందిన యోగ్యతా పత్రము లేనివారికి సహకార సంఘ శాఖల యందుద్యోగము లీయరాదు. ఇట్టివారిని ప్రధాన కార్యాలయమునకు శిక్షణ నొసంగుటకుగాను రప్పించవలయును. నేనీ విషయమును, రిజిస్ట్రారు గారితోను, గౌరవ కార్యదర్శిగారితోను, ముచ్చటించితిని వారు కొన్ని మార్పులతో చేయబడిన స్కీమును ఆమోదించి యున్నారు. దీనిపై అధికారుల అంగీకారమునకై త్వరగా రిజిస్ట్రారుగారు పంపవలయును.

దేశభాషలయందు వక్షీ పట్టికలు ప్రకటించవలయును, గ్రామ సంఘములయందు లెక్కల తప్పక్కలు చేయుటకును, లెక్కలు వ్రాయుటకును సులభమగునట్లు.

రాజా ప్రతాప గిర్జి గారు



వీరు హైదరాబాదు ధనవంతులలో ముఖ్యులు, దానశీలురు ఎన్నియో ప్రజాహిత సంస్థలకు సహాయము చేయుచున్నారు. చక్రవర్తిగారి జన్మదినోత్సవ సందర్భమున వీరికి 'రాజా' బిరుదము నొసంగబడినది.

హైదరాబాదునకు సహకారోద్యమము వ్యాపించక పోవుటకు కారణము వివిధ భాషలు యున్నవి. ఉర్దూ, తెలుగు, మహారాష్ట్రము, కన్నడము, ఇంగ్లీషు భాషలయందు పత్రికలు ప్రకటించ వలయును. ఈ నాలుగు భాషలయందు తర్జుమా చేయువారిని నియమించ వలయును అన్ని విషయములు భాషాంతరీకరించి విద్యాగంధములేని రైతులకుపకరించునట్లు జేయవలయును.

నేనిట్టి సంఘము స్థాపింప బడినందుకు సంతసించుచున్నాను. విద్యాధికులను మేల్కొలుపుటకు కొన్ని గొప్ప పనులు జేయవలసి యున్నవి. నేను స్వయముగ ఈ సంఘము [illegible] సహాయపడుటకు సంసిద్ధుడనై యున్నాను.

జూలై ౫, ౧౯౩౬   బి. ఎ. కాలిన్సు
సంతకము

వివిధ విషయములు

అ. భా. కార్యనిర్వాహక సభ

ఈసభ కలకత్తా నగరమున ఈ నెల ౨౦వ తేదీజరుగునని జెనరల్ సెక్రెటరీగారు ప్రకటించియున్నారు.

స్టేచూటరీ కమీషను

కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీయుత శ్రీనివాస అయ్యంగారు, కాంగ్రెసు నాయకులు పై కమీషను యెదుట సాక్ష్యమొసంగరని తేటపరచిరి.

హిందీ నేర్చుకొనుడు

అళ్వారు మహారాజాగారు తమస్టేటు యుద్యోగులందరును ఒకనెల రోజులలో హిందీ భాష నేర్వవలయుననియు, లేనిచో పదవుల నుండి తొలగించబడుదురనియు ప్రకటించినట్లు ఒకరను రాజస్థాన్ పత్రిక వ్రాయుచున్నది.

నాగపూరు సత్యాగ్రహము

మహాత్మాగాంధీగారి లేఖపైన నాయకులకు భేదాభిప్రాయములు కలిగినవి. సాంబమూర్తిగారును, బరూచాగారును ఆయుధములు పట్టుకొని సత్యాగ్రహము సలుపుట నీతివిరుద్ధము గాదని, వాదించిరి. ప్రజలతో సత్యాగ్రహము జేయుటకుత్సాహము గలదు అవారీగారిని బంధించి నెలరోజులు తీర్మానించుటకై సభ జరుపబడినది.

ఫార్వర్డు పత్రికాఅభియోగము

హైకోర్టునందు అప్పీలు పైన తీర్పువిని పించబడినది. సంపాదకులగు సత్యరంజనబక్షిగారికి మూడునెలల కఠినశిక్షకు బదులు [illegible] రోజుల విడిశిక్షయును, జుర్మానా [illegible] నుండి రు ౧౦౦ కును హెచ్చించబడినది.

కోయంబుత్తూరు బ్రాహ్మణేతరసభ

ఈమహాసభ జూలై [illegible] తేదీ [illegible] జరిగినది. ఆమోదించబడిన తీర్మానములలో స్వపరిపాలనమును గూర్చియు, అస్పృశ్యులను దేవాలయములలోనికి రానియ్యవలయు ననియు, నవి ముఖ్యములు.

అస్పృశ్యతా నివారణసభ

బెంగుళూరులో మాలవ్యాగారి ఉపన్యాసము.

భరతఖండము క్రమముగ అస్పృశ్యుల స్థితి చాల శోచనీయముగా నుండెను. ఆ కొంత నుండి గాంధీ మహాత్ముడుగూడ ప్రయత్నించుచు కొని చున్నాడు. కేవలమీ అభివృద్ధి చాల హెచ్చినది. జరిగినది సంతృప్తి కరము గాదు. అస్పృశ్యులను స్పృశించవలెనన్న శబ్దము భారతవర్షమునందు వినరావలెను. అన్ని జాతులవారికి విద్య గిడ్డ సరసమో నీరులభించునట్లు సదుపాయములు చేయవలెను. అస్పృశ్యులకు ప్రత్యేక పాఠశాలలు నిర్మించ కూడదు. ఇప్పటియున్న పాఠశాలలోనే చేర్చుకొనుట కుత్తరువు చేయవలెను. బరోడా, మైసూరు, కొల్హాపూరు సంస్థానముల వారు విద్యావిషయమున మన కృతజ్ఞతకు పాత్రులై యున్నారు. భగవంతునకు పక్షపాతము లేదు. కావున మనకెట్టి సౌకర్యములు నొసంగెనో వారికట్టివే నొసంగియున్నాడు. వారిలో విద్య బాగుగా వ్యాపించినచో వారి కిరాగలరు. విద్య వ్యాపించినచో నారాయణ శబ్దము ప్రతియింటను వినబడును. అప్పుడుగాని వారిలో జగదీశ చంద్రబోసు, సర్ ప్రఫుల్ల చంద్రరాయి గార్లవంటివారు యుద్భవించగలరు. అస్పృశ్యతకు ముఖ్య సాధనము విద్య వ్యాపింప జేయుటయే. వృత్తి విద్యను, మత విద్యను, చేతిపనులును, వారికి నేర్పవలయును. "సర్వంవిష్ణు మయంజగత్తు" అని ప్రహ్లాదుడు నుడివెను. కావున మన దేశమునందున్న అన్నిమతముల వారును యీభావనికి పూనుకొనినచో కొద్దికాలములో అస్పృశ్యత తొలగిపోవును

[illegible] అఖిల భారత హిందూ సంఘమున్నొ రచినటుల అస్పృశ్యతకు కూడ నొకసంఘము ఏర్పరచ ప్రయత్నించు చున్నాను. కొలది కాలములోనే [illegible]. [illegible] [illegible] ముఖ్యులు గావలయును. పూజ్యాచార [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రేమతోను దీక్షతోను [illegible] చేయ [illegible].

[illegible] [illegible] నష్ట పరిహారము [illegible]

[illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నష్ట పరిహారమును [illegible] తెచ్చిరి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. శ్రీ శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] జేసెను.

[illegible] [illegible]

పూనానగరమునకు యొక [illegible] [illegible] భార్య ముగ్గురు మొగ పిల్లలను గనెను. తల్లి పిల్లలు తో [illegible] నున్నారని తెలియుచున్నది

చీనాకు భారత సైన్యము

హాంగ్‌కాంగులో నున్న సైన్య [illegible] భారత సైనికులు [illegible] [illegible] [illegible] తెలియుచున్నది.

భూమిలో దేవాలయము గన్పట్టుట

నావనగరము నందు వర్షము చే పడు నాల్గు మైళ్ల వైశాల్యముగల ప్రదేశము కనబడెను. అందులో మూడు దేవాలయములు కనుపడెను. ఇట్టి భారత దేశమునందు యెన్నియో కలవు.

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

గోలకొండపత్రిక
ప్రభవ నామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౦
శనివారము

లోకల్బోర్డు ఎన్నికలు

ఈ విషయమై వరంగల్లుజిల్లా పౌరులు లోకల్బోర్డు సంఘసభ్యులను సమర్పించుకొనిన దరఖాస్తు స్థలాంతరమున ముద్రించియున్నాము. మనరాష్ట్రమున విద్యాధికుల సంఖ్య హెచ్చుచున్నను స్థానిక స్వపరిపాలనము కొన్ని రాష్ట్రములయందువలె ప్రభుత్వమువారిచే నొసంగబడలేదు దీనికి కారణము ప్రజలయుపేక్షయును యుండవచ్చు. ప్రతి నాగరిక రాష్ట్రమందు ప్రభుత్వము తన భారము కొంత ప్రజా ప్రతినిధులకొసంగి స్వపరిశ్రమలు తగ్గించుకొనుచున్నది. దీని వలన పరిపాలనము చక్కగ జరుగుటయే కాక ప్రభుత్వోద్యోగుల ధనము మిగులుచున్నది. ప్రతివిషయములు యెరుగుట ప్రభుత్వము యోగ్యము కలిగించుకొనుటన నాగరిక ప్రభుత్వలక్షణము కానని ఇప్పుడు తెలియబడుచున్నది అందుచేతనే లోకల్బోర్డు సంఘములు, పురపాలక సంఘములు, శాసనసభలు, మొదలగు వానిని ప్రజాప్రతినిధుల కొప్పగించబడుచున్నవి. ఈ సూత్రము ననుసరించియే మనప్రభుత్వమువారు లోకల్బోర్డు సంఘములస్థాపించునప్పుడు ప్రజలకు తమ విన్నపకర్తవ్యములు నెరవేర్చుటకు శక్తిగలిగినచో ఎన్నికల హక్కు ప్రసాదించబడునని సూచించియున్నారు". తల్లియైనను అడుగనిదె పెట్టదన్నటుల ప్రజాను రంజకముగ పాలించునే ప్రభువులైనను ప్రజలువాంఛించనిది ఏహక్కయినను సంక్రమించునా? ఇంతవరకు మనరాష్ట్రమునందట్టి హక్కులు లేకుండుట ప్రజలయూరకే యుండుటవలననే నిస్సందేహము. ప్రజలిప్పుడిప్పుడే మేల్కొని తమధర్మములుగూర్చి తెలిసికొనుచున్నారు. అట్టియెడ పాలకులు పాలితుల వాంఛలీడేర్చుట శ్రేయస్కరము. దయామయులగు ప్రభుత్వమువారు వరంగలు జిల్లా పౌరులకు లోకల్బోర్డు బోర్డులందు సభ్యుల నెన్నుకొనుటకు మొదలగు హక్కులు తప్పక ప్రసాదించెదరని నమ్ముచున్నాము. ఇట్టినూతన మార్గము [illegible] ప్రాంతము ముఖ్యపట్టణము [illegible] మార్గదర్శకమగుగాక!

అస్పృశ్యత: మాళవ్యాగారు

బెంగుళూరు నందీవారము జరిగిన అఖిలభారత అస్పృశ్యతా మహాసభయందు పండిత మదన మోహన మాళవ్యాగారు గావించిన యుపన్యాసము సనాతనధర్మ పరాయణులందఱు ముఖ్యముగ గమనింపదగియున్నది. "భగవంతునికి పక్షపాతములేదు గాన మనకెట్టి ధీశక్తి నొసంగెనో అస్పృశ్యులకుగూడ నట్టి ధీశక్తినే యొసంగెను," అనివారు నుడివిరి. సనాతనధర్మ పరాయణులను, హిందూ మతధర్మమునకు పట్టుగొమ్మయును అగు మాళవ్యాజీ గారిట్టి వాక్కులు వెలువరించిన పిదప దురాచార పిశాచమగు నీఅంటరానితనము హిందూ సంఘమునందిక నిలచియుండునా! అస్పృశ్యులకు విద్యగఱపిన వారిలోగూడ మేధావంతులుద్భవించెదరని పండితజీగారి అభిప్రాయము. "సర్వంవిష్ణుమయంజగత్" అనిమన యుద్గ్రంథములు ఘోషించుచున్నవి కాన అస్పృశ్యతా నివారణకై పూనుకొనవలయునని కోరుకొనుచున్నారు. పూర్వాచార పరాయణులుకూడ తమ అభిప్రాయములు మార్చుకొనుచున్నారు. మైసూరు, బరోడ రాష్ట్రములయందు పంచముల బాలుర ప్రజాపాఠశాలలలోనికి జేర్చుకొనుచున్నారు. వారిలో విద్యవ్యాపింప జేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఇటీవల మహాత్ముడు అస్పృశ్యత మనకు అవమానకరమగు విషయమని వ్రాసియున్నాడు. అగ్రజాతులు వారితో నాలవజాతితో మెలంగినటుల వారిని తమ గృహములలోనికి రానీయవలయును. తమ బావుల నీరు తోడుకొనుట కిచ్చగింపవలయును. సృష్టికర్తయగు పరమాత్ముని సాన్నిధ్యమునకు వారిని జేరనీయవలయును. అపుడేహిందూ సంఘము ఇంతవఱకు గోల్పోయిన బలము సంపాదించి నూతన తేజస్సుతో ప్రపంచమున ప్రకాశింప గలదు. త్వరలో హిందూసంఘమునందుగల నీకళంకము నశించిపోవుగాక!

రోడ్లదుస్థితి

ఇపుడు వర్షము మితముగ గురియుచున్నది. నాంపల్లిచమనునుండి అఫ్జల్‌గంజు వఱకు గలరోడ్డు బురదవలన నడువ వీలుండదు. రోడ్డు ఇరు ప్రక్కలనుండి నడుచుచున్న బాటసారులకు మోటారులు, గమనమువలన వారుధరించు వస్త్రములు మలినమగును. ప్రతిసంవత్సర మిట్లగుచున్నను, నగరపురపాలక సంఘమువారు శ్రద్ధగైకొనకుండుట శోచనీయము. రోడ్లు ఇతర నగరములందువలె టారుపోసి చేయకున్నను బురదయైనను తీసివేయబడదు. ప్రజలు సంఘము వారికి చెల్లించుచున్న పన్నువలన వారికేమి లాభము కలిగించుచున్నారో సంఘమువారికే యెరుక. మనరాష్ట్రమున ప్రతిచోట పురపాలక సంఘములులేవు; ఉన్నచోట్ల పరిపాలన మీరీతి యున్నది. ప్రజల మొఱలరణ్యరోదనములు, పత్రికలందలి విమర్శనములు బుట్టదాఖలు. ఇక గతియేమి?

శ్రీపాఞ్చరాత్ర వైష్ణవ మహాజనసభ

(ఒక విలేఖరి)

శ్రీప్రభవనామ సం॥ శ్రావణ శు॥ ౧౦ శుక్రవారము పగలు ౧౨ గంటలకు శ్రీపాఞ్చరాత్ర మహాజనసభ జరుగును. కార్యాటంకములచే సభను రాజాలనివారు, సభా సమావేశ తేదికి నాలుగుదినములలోగా తమతమ యోగ్యులుగాను, గౌరవసభ్యులుగాను తోచు ముగ్గురు విద్యావంతులగు స్వమతాభిమానుల పేర్లను, వారి చిరునామాలతో వ్రాసి సంఘకార్యాలయమునకు (కార్యదర్శి కారద మలకపేట) అంపవలయును.

పట్టణమునందును ఆయావీధులందును, మరియు గ్రామాంతరములందును, కొన్ని సంఘముల నేర్పరిచి వాని ద్వారమున మతోన్నతికి తగు ప్రయత్నములు చేయవలయును.

మహాజనసభా సమావేశ దినమున ఈక్రింది కార్యక్రమములు జరుగును.

౧. కార్యనిర్వాహక కార్యదర్శి సభ్యుల నెన్నుకొనుట

౨. సంఘనియమముల యంగీకారము.

౩. శాఖసంఘముల ఏర్పాటు, మరియు వాని కార్యదర్శుల నిర్ణయము.

౪. ధర్మాభివృద్ధియగు జీవన వృత్తిని గూర్చి సభ్యుల యభిప్రాయములు.

స్వమతాభిమానులగు నగర గ్రామవాసులెల్లరును ఈమహాజన సభను మిక్కిలి ప్రీతితో విచ్చేయ సంసిద్ధులై, వారు తమ ఉత్సాహమును పత్రికల మూలమున జూపుచున్నారనియు, మరియు నీమహాజనసభ మిగుల జయప్రదముగా జరుగుననియు తెలియుచున్నది.

సంఘమునకు పాటుపడు మహాశయులలో ముఖ్యులును గౌరవ నియోగులునగు శ్రీమాన్ దివాకరం రామానుజంగారు మిక్కిలి సంసిద్ధులైయున్నారు దేవదేవుడు పరమేశ్వరుడు సేవకపోషకుడు [illegible] మిక్కిలి యభివృద్ధి చేయుగాక!

గ్రామ సమాచారములు

గద్వాల

(స్వకీయ విలేఖరి)

ఘోరజల సమాధి.

ఈ సంస్థానమందు ప్రవహించుచున్న కృష్ణా మహానదిని దాటుటకు శాసనాల యను గ్రామము కడ్డ ఒకొక ఘాటు ఏర్పడి యున్నది గత వారమునను అరిగిలి (పడవ) పై సుమారు ... మంది దాటు చుండిరి. ఆ యరిగిలిలో నొక కోమటి యుండెను. తనకుల మర్యాద దప్పక ... యితడు ... పల్లాల బియ్యము మొహాట్లా పంపుగలో నమ్మకొని మాచిలాగము గడించ వలెనని అరిగిలలో నెక్కించి యుండెను ఈ ... అరిగిలికి కంరము వలకు నీళ్లు వచ్చెను ... బోయలు ... నేమియు లక్ష్యపెట్టక పడవ నడుపసాగిరి. అలలు విశేషమై బుట్టిలో ... సంచుల తడిసెను. ... దరిలో పడవేయ వలసి ... పడవేయు ... అరిగిలి తటాలున మునిగె ను. అరుగు నలుగురు స్త్రీలొక కుటుంబము వారుండిరి. ఒక ... మునుగుచు ... పోవుచుండెను ... మోటుమెట్టి కోమటి మునిగిపోవుచుండెను గాని పట్టి తేలలేదు బోయవారిలో కొందఱు ... ఈదుకొని వచ్చిరి ... ఒక ... పాయి ... చుండ ... కొట్టుకొని ... దరిని జారిపోయి ... పోయియుండెను ... ఘాటున ... చెందెను. ఈ ఘాటు నేటిది కాదు ... ఘాటులందును. అప్పుడు ... ఘాటుకు ... నడుపవలెను. జనుల మేలుకొఱకు యీ ఘాటుకు ... గా ... ప్రభుత్వము ... పెట్టుట యేలేక యింకొక సరియైన యేర్పాటు చేయుట మేలు.

మహా రాణీగారి వ్యాధి

గద్వాల మహారాణీగారి పెద్ద కుమార్తకు శరీరము జబ్బుచేసి యుండుట చాల విచారకరము. ఈ సంగతి తెలిసిన వెంటనే శ్రీ మహారాజా ... గద్వాలకు విచ్చేసి యున్నారు. ... మహారాణీగారి ...

ఖానాపూరు తాలూకా

కొలది రోజుల క్రిందట, ఖానాపూరు తాలూకా ... మహారాజశ్రీ పింగళి ... గారు, ఈ ... ముఖ్యముగ తెలిపిన సంగతులు అందరికిని విదితమే

... మా గ్రామమున బ్రహ్మశ్రీ ... సుబ్రహ్మణ్య శాస్త్రి గారు ... మహాజరు ... గ్రామము ... అధికారి ... సహా యమునే ప్రజలను ... వారిచేతి సంతకములను తీసుకొని ... వారి సమక్షమునకు పంపి యుండిరి శాస్త్రి ... గారి మీదకర్ ... ఖానాపూర్ తాలూకా ప్రజ ... తీసుకొని రాబడినవి. విచారిం చుట ... ప్రజలు, తమకు ... (దస్తురులను) తీసు కొనిన ... మొరపెట్టు కొనుటకు ... యున్నారు. కొలది రో జులలో ... బోధపడగలవు.

మహాజరు ... మహారాజశ్రీ మాడి రాజు ... ప్రజల సమ్మతిలేనిదే ... చేయించి యిచ్చినారనియు, దానితో ... దానిలో ... ప్రజల కంత ... శ్రీవారికి ... యింక ... మాత్రము ...

... ప్రజల ... నిలువబడిన ... తముఖులో ... స్వాగత పత్రము ... శ్రద్ధ కొనుటకు ... ధైర్యముందునా? ... వారి కొంపలను ... ప్రజాద్రోహము, ప్రభుద్రోహము, చేయు చున్న ... స్వాగతపత్రమిచ్చి ... మాట ... గాని పని లేనిదే ... వారికొంపలు ... ప్రభుత్వ స్థితిగతులు ప్రభువుల ... తెలియును! ... స్వాగత పత్రముమీద ... మిచ్చియున్నారు ... ఇచ్చియున్నారు? అంతయు ... వారిని ... శిక్షింప ... ప్రజా మొదలియగు ... మహాజరునామా ప్రజా ... కొదనియు, ప్రజలు ... చేయునది ... ప్రభువులు ... కొఱకుదరని ... చేయుచున్నాము.

ఇట్లు

ఖానాపూర్ తాలూకా ప్రజాభిమాని.

ఉప్పల

(ప్రత్యేక విలేఖరి)

కాలస్థితి

ఈ వారమునందు స్వల్పవర్షములు పునాసలకు మహాలాభముగునట్లు కురిసినవి. ఇన్ని వర్షములు కురిసినను ఇంతవఱకు చెరువులలోనికి నీరు రాలేదు. పునాసలు చేయుట పూర్తి అయినది. చెరువులలోనికి నీరు వచ్చి ననేకాని కర్షకులు వరి పైరు చేయుటకు వీలులేదు.

రాకపోకలు

అమర్దాదు 2౪ వ తేదిన హజూరాబాద విద్యాశాఖ నాజరు సాహెబ్ గారు ఆదివారం పేటనుండి ఉపాధ్యాయుల సభకై ఇచ్చటికి విచ్చేసియుండిరి సభ పూర్తి అయిన పిమ్మట ౨౮ వ తేదిన వెడలియున్నారు.

ఉపాధ్యాయుల సభ

ఇది వఱకు ప్రకటింపబడిన ప్రకారము అమర్దాదు ౨౭వ తేది ఆదివారమునాడు పదిగంటలకు హుజూరాబాద విద్యాశాఖ నాజరు సాహెబ్ గారి అధ్యక్షతక్రింద సభ సమావేశమైనది. ... తాలూకాలోని ... పాఠశాలలో ఉపాధ్యాయులు సుమారు ... మంది విచ్చేసిరి. నాజరు సాహెబ్ గారు ఉపాధ్యాయులందరికి ... విద్యావిధానమును ... ప్రకరముల ... సంగతులను ... విపులము గా ఒంటిగంటవరకు బోధించిరి. ... పాఠశాల ఉపాధ్యాయులగు శ్రీయుత ... నారాయణగారు ... ప్రార్థన గానించిన పిమ్మట సభ ముగింపబడెను.

శ్రీ శ్రీ పుష్పగిరి భారతీ స్వాములవారు.

వీరు ప్రస్తుతము ... నివసించియు న్నట్లు తెలియుచున్నది. వీరు శిష్యులచే ... పల్లి మున్నగు గ్రామములకు ... వారలను ... ద్రవ్యములను తీసికొని వచ్చుటకై ... పంపియున్నారు

తాళపత్ర గ్రంథ సంపాదనము

మా సంఘము పక్షమున గతసెలవు కాలపు సెలవులలో పర్యటనము సలిపిన శ్రీమాన్ ... పాటి వేం కట రమణా చార్యులు బ్ర. శ్రీ ... నారాయణ శాస్త్రిగార్లను, తాటికొండ వాస్తవ్యులగు జోసి చిన్న కృష్ణయ్య గారివలన ... తాళపత్రము, ... గ్రంధము ... జ్యోతిష ... అధ్యాత్మ రామాయణము, మహబూబ్ నగర వాస్తవ్యులగు పల్లెర్ల కృష్ణమూర్తి గారివద్ద ... భారతము ... ఉత్తరకాండ రామాయణము, బ్ర. శ్రీ రామశాస్త్రి గారివలన ... చంద్రికయును, లభించినవి ఈ మహనీయులకు కృతజ్ఞతావందనము లందజేయు చున్నాము. పూర్వుల ... తాళపత్ర గ్రంథములు ... శిథిలముగానుండ ... అన్నివిధముల ... శ్రద్ధతో మాపరిశోధకుల ... పెదుమానుయులు ... మార్గదర్శకులగుదురని నమ్ముచున్నాము.

మా. ... రావు,

కా. ...

స్థానిక వృత్తాంతములు

అకాలమృత్యువు

[illegible] సర్కారువారి [illegible] అకాల [illegible] మరణించెను. [illegible] వారి కుటుంబమునకు మా సానుభూతిని తెలుపుచున్నాము.

గొప్ప సర్కసు

[illegible] లోని [illegible] సర్కసు [illegible] జేసి [illegible] చున్నారు.

[illegible]

[illegible] హైకోర్టు [illegible]

బెంగాలు సమస్య

[illegible] ప్రధానమంత్రి [illegible] ప్రజలకు [illegible] నిజాం గారికి [illegible] వారితో [illegible] రాజకీయ [illegible] విషయమునందు [illegible]

నిజాం ప్రభువుగారు

[illegible] ప్రభువుగా [illegible] దర్శించుటకై [illegible]

దానకర్ణుడు

[illegible] దర్శించిరి. తమనుతో [illegible]

దేశి దేంబు[illegible]

[illegible] ఎల్లా [illegible] దర్శించెదరని తెలియుచున్నది.

[illegible] అవారీగారు



వీరు సార్వీయనాయకులు. [illegible] నాయకులు. ప్రభుత్వమువారు వీరికి (౮) సంవత్సరములు కఠిన శిక్షనొసంగి [illegible] గడచినవి.

ఘోరహత్య

గత గురువారమునాడు [illegible] బేగంబజారు [illegible] వానికి [illegible] సాహుకారి [illegible] జరిగెను. [illegible] సాహుకారి నుండి [illegible] తీసికొనెను [illegible] చొక్క [illegible] ప్రకారము తీసుకొనుచుండెను కాని సాహుకా [illegible] ఇదియే కలహకారణము [illegible] హత్యకు పరిణమించినది సాహుకారు [illegible] ఒరగి [illegible] యుండెను [illegible] (చిన్నకత్తి) తీసుకొని సాహుకారిని [illegible] గాయము [illegible] కలవాడై [illegible] దవాఖానకు [illegible] యెను. తక్షణమే మృత్యువు సంప్రాప్తించెను. ,,నా [illegible] చూపించుమని" [illegible] మాసముక్రిందట [illegible] తన కొమారుని వివాహము [illegible] జేసియుండెను. దుకాణములోని నొక [illegible] అడ్డము రాగా అతనికి కూడ గాయములు [illegible] శుక్రవారమునాడా [illegible] మరణించెను. హత్యయొనర్చినవాడు ఉన్మాదుడని [illegible] బొంబాయి నుండి [illegible] పోవునపుడు [illegible] యుండెను. [illegible] చర్య జరుపుచున్నారు [illegible] దుకాణములు [illegible] మూయబడియుండెను.

పశువైద్యము

(శ్రీ సూర్యనారాయణ శాస్త్రిగారు)

ఈ మధ్య పరిశ్రమ వ్యవసాయ శాఖల కార్యదర్శులగు మిస్టర్ కోలిన్సుగారు మహబూబు నగరమునకు దయచేసినప్పుడచట స్థానిక వెటరనరీ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ డాక్టర్ దామోదర్ గారు తమ సమక్షమునకు వారిని తీసుకొనిపోయిరి. వారచట తమ శిబిరకటిర ప్రాంతమునందు చాల గొఱ్ఱెలు చనిపోవుటచే నున్న పరిశ్రమ తీవ్రగతికి వచ్చునదియని తెలియచేసినది గాన వెంటనే పోయి కారణము లారసి రిపోర్టు చేయవలెనని డాక్టరు దామోదర్ గారికి ఆజ్ఞాపించిరి. డాక్టరు గారు స్వయముగా దమ పని చూచుచు శ్రద్ధగలవారగుటచే వెంటనే పోయి విచారించి రిపోర్టు నొకదానిని జక్కని విమర్శనతో పంపియున్నారు. అందలి ముఖ్యాంశములు పశ్వాభివృద్ధిగోరు ప్రతివారును గమనింపదగినవియున్నవి. కొంచెము లోచించి చూచిన ప్రస్తుత పశువైద్యములవలని నష్టములు దశోపకరణములును భయంకరములై గన్పట్టును.

కేవల వ్యవసాయమే ముఖ్య జీవనాధారముగా గలిగి నూటికి తొంబది మంది ప్రజలున్న మన దేశమున వ్యవసాయమభివృద్ధి నొందవలయును. మేలుజాతి పశుల పెంపుచే వ్యవసాయికి కృషులు లాభకరముగా జక్కని పద్ధతులపై గొనసాగుటయు జరిగిన కృషిఫలములుగాక పంటలు పండుటకు గావలసిన దిగుబడులను లభించుచుండుటయుగాక కృషికర్మకవసర జీవనమును తెలియు గూడదోయనును. పశువులవలె మనుష్యులకు పరికరము జంతువేదో కేవలము లేదు. ప్రతిదియు జచ్చియు బతుకు మనుజున కనేక విధముల నుపకరించుచున్నది. ఆవులు బర్రెలు గొఱ్ఱెలు మేకలు మనకును పాలు పెరుగు, వెన్న, నెయ్యి మొదలగు పుష్టికరములగు యాహారయోగ్య పదార్థములనిచ్చి పోషించుచున్నవి. ఎద్దులు, దున్నపోతులు పొలమును దున్నుటకును బరువులు మోయుటకును బండ్లీడ్చుటకును మొదలగు యనేక విధములగు పనులందు మనకుపకరించుచున్నవి. పేడ యెరువు మూత్రమును బాలిముఖ్యకరమైన యెరువులగు యిను ...

... చున్నవి. ఈ న్ని యు ...

[illegible] పశువుల చర్మము బొక్కలు, వార్లులు, పళ్ళు, నరములు కొమ్ములు మొదలగునవి యనేక పనులకు [illegible] [illegible] [illegible] [illegible]

కాల్యముగా ప్రసంగమైన మనసోలు మనవరముల రక్షణ ఆవి పాల్యులట్టి నుసిసుద్యగమునుగా వాశానబడుచున్నవి. ఈ పండెనితరావరముల తో బాటి శ్యమ కల్పిధ్యాత్రిసితతి, జాలని పారదంతమునకు ఫలము బొందుటకు గావలసిన కృషికి మనుజులును బశువులును గావలయును. వీనిలోనే దేనియక్క హీనస్థితియందుండినను పెండవది బలహీనమగును. కావున మనుజులును బశువులును యభివృద్ధికనొక్కసారి తారము. అదనున మనుజునకై పశువును గష్టించి పంపత్సర గ్రాసము సంపాదించుకొనుట యందు తోడ్పడుచున్నది. అదనున కృషిజేసికొనిన మనుజుడే వినమున ఫలమును సంవత్సరమునసుభవించుచున్నాడో మనుజునితో బాటు తానును గష్టించిన పశువునకు సంవత్సరమంతయు దనభాగమునుభవింప నక్కరలేదు. అయిన బశువు దన భాగమునకు పేక్షించునది మనుజునకక్కరకురాని పదార్థమే. మనకక్కరకు రాని పదార్థముల దిని తన దేహమును మన యభివృద్ధికై వినియోగించు పశువులయొక్క త్యాగమే నిజముగను త్యాగము. ఇట్టి పశువులయొక్క పరిస్థితిం గాంచిన గతికి వాని నుండేమునున దెను గాదు మనను. పశువుల యెడ మనము చూపవలసిన శ్రద్ధ నేమాత్రము చేసికొనుటలేదు. నోరులేని ప్రాణుల మాటయటుండగా స్త్రీల సైన ... వలసిన యాహారమును సరిగా నొసంగుటలేదు. ... తగు రక్షణకై పాలుపడుటలేదు, వానిని రోగముల బారినుండి రక్షించుకొనుటకు పనులసిన జాగ్రత్త బడుటలేదు. ఉపకరించు పశుయును వానిని జక్కగా మేపి గృహపశువులనుకొనుట వానికి మేత వేయుట యనవసరమని తలంచబడుచున్నది కాని స్వార్థపరాయణుడైన మనుజుడు స్వవిశేషమున మాత్రిమటులను కొనుటలేదు. పాలించెడు గోవునకు మేతకు జొన్నయు గడ్డియు నిచ్చుటయేగాక నులకలు ప్రతిగింజలు తెలుకపిండి మొదలగు పుష్టికాహారముల నిచ్చుచున్నాడు. అయ్యది దొండిపోయిన జొన్నయు యినకు గ్రమముగా వేయుడు. పాలమాలో ఒకనేనుయున్న కాలమున నెద్దును బోషించిన విధము ఫలమింటుజేసిన విరాదగాన్పించరు. విలియాంగ దృష్టిపనము ప్రబలిన తిరువాత మతియు హైవ్వత పటుసించినవి. రానురాను మనుషులయిన తలిదండ్రుల పోషణము వ్యర్థమనియెంచునిలికి వచ్చినది.

ఒక ప్రక్కన పరిస్థితు లిట్లుండగా నొంటెలు ధనాశా పరులును, సర్కారుద్యోగులు బలమయిన కేతనము గొనువారలు నైయున్న పాతంబోకు భూములు, గుట్టలు మొదలగు ప్రదేశముల గంత్రాక్కనకు గొని దుర్ప్రదేశమున ఫలోగడు గడ్డిపెచ్చి నుండెడు చేర్చించి తమ ... [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

కాదా! ఇట్టి స్థితియందు పశువుల యజమానులు వానిని మైలునకు వనుల కొల్ల. [illegible] Govt pasture lands [illegible] పశువులకే గాని తదితరుల కాని కవకాశము లేదు. అదలికి పోయి మేయవచ్చునని కొలిన గ్రామప్రాంతముల గాలిమట తో డనే యుటవిశాఖ వారలు వానిని నిర్బంధించి యజమానుల బాధింతురు. గొఱ్ఱెలు మేకలు ప్రవేశించినచో గొన్ని సమయములందు వానిని ప్రభుత్వ నుమ వశి ఖండించి భక్షించుటయు, దయుకూడా నొకధరలకు నిర్బంధముగా వేలము వేసి యందుదాని గొనుటయు జేయుదురు. ఎండలతో గొల్లవాండ్రు తమ సర్వస్వమయిన గొఱ్ఱె మేకలకు మేత దొరకక యచ్చటను భయముతో నాలుస్వల్పధరలకమ్ముకొనిరి. ఈ విధముగా మేతలేని పశుజాలమున కంతకాలము పరిమృత్యువున్నది. భూమిపై గడ్డి యెండిపోవుచు, వినికి నోవులు మేత నియును దొరకక కల్లమస్త్రాణ విశిష్ట ప్రాణములయిపోవును. శరీర ధారణ జేసియుండిన ఏ జంతువులపై వానలకుట తో డనే పండుట కొంటి యుక్తి మారిపోవును. అదే కారణమున మనుజునికి కృషి కర్మకత్వంతో నవసరమగు వర్షకు ప్రారంభమున గోవులు మరణించుటచే జేయు పనిగిపటులగుటయే కాక నూతనముగా గొన్నిటిని సంపాదింప కష్టపడవలసి యుండును. ఇటుల పశువుల కాలమున నొప్పిగనొదున యజాగ్రత్త అజ్ఞత స్వార్థ పరత్వములవలన మనుకొంచి మన కష్టనష్టములకు గారణభూతములయున్నవి. ఇట్టి దుస్థితి నానాటకు దీన్నిగా సంవత్సరములకుంచెను ప్రబలియున్నవి. సుస్థిరంచిన జంతువులు నాశమగుటతోడనే నూతనముగా మొలచిన లేత పొట్టిగడ్డి నారుతో తినుటవలన నాగిత్తితో నెంతయో మట్టిని గూడ దినును. అంతేనని రోగ్యగ్రహణికి గురియగును లేమ నేలల గడ్డి మేయుటయు పరిపాలముల నీరు నిటిని త్రాగుటయు బాలభయంకర రోగకారణములు మున్నది.

పై జూపింపబడిన యంశములబట్టి మన్నిరిశ్రమ తీవ్రించుటకు గొఱ్ఱెల వినాశ మెట్టో వ్యవసాయ పతన స్థితికి పశువైద్య మిటులని తెలిసి కొనవచ్చును. గొఱ్ఱె యిత్రేముల వృద్ధికి వ్యవసాయాభివృద్ధికి పశువుల పెంపునందు శ్రద్ధ గొనవలసి యున్నది.

జాబులు

వరంగల్లుజిల్లా లోకల్బోర్డు సభ్యులుగార్ల సముఖమునకు

అయ్యా,

తెలంగాణ ప్రాంతమునందు చరిత్రా విషయములనుసరించి ఓరుగల్లునకు ప్రత్యేక ప్రాముఖ్యము గలదు. ఇది కొంతకాల మాంధ్రదేశమునకు రాజధానిగ నుండెను. ఇప్పుడు తెలంగాణ ప్రాంతమునకు ముఖ్యస్థలము. ఈజిల్లా జనసంఖ్య ౯,౨౫,౦౮౧, వైశాల్యము ౭౯౮౮ చదరపుమైళ్లు.

ఇంతవరకు ఆచరణ యందున్న లోకల్బోర్డు సంఘముల నిబంధనలనుసరించి అధికారేతర సభ్యులను జిల్లా తాలుక్దారుగారు నేర్పఱచు చున్నారు. ఈరీతి నేర్పఱచబడినసభ్యులు నిజముగ ప్రజాప్రతినిధులు కాజాలరు. వారి సర్వాధికారము అధ్యక్షుని హస్తగతములై యున్నది.

లోకల్బోర్డు ధనము ప్రజలది. ఇది ప్రజావసరమునకై వెచ్చింపబడును. దానిని పాలించు అధికారము ప్రజలకు గలదు. అందు వలన ప్రజాప్రతినిధులు సంఘము యందుండుట ముఖ్యమని నిర్ణయింప బడినది.

లోకల్బోర్డు చట్టము యొక్క (౮) సెక్షను నందిట్లు గలదు.—

"క్రమేణాభివృద్ధి సంఘోద్దేశములు పూర్తిగ గ్రహించినపుడు సమ్మతులననుసరించి సభ్యులనెన్నుకొను పద్ధతి ప్రవేశ పెట్టబడునని ప్రభుత్వము నమ్ముచున్నది."

ఫినాన్సుదాయ శాఖ మురాసిలా సంఖ్య ౨౬౪ ఖుర్దాదు నెల ౫ వ తేది ౧౩౨౧ ఫ. ఔరంగాబాదు సుబేదారుగారికి వ్రాయబడిన దాని యందిట్లు గలదు.—

"అన్ని జిల్లాలలో నేవిధ నాగరికత యందున్నదో దానినిబట్టి పరీక్షార్థము అధికారేతర సభ్యులనెన్నుకొను పద్ధతి ప్రవేశ పెట్టుట కధికార మొసంగ నిచ్చిన"

పై శాసనముల వలన ప్రభుత్వము తన ప్రజలు నాగరికత చెందిజ్ఞానవంతులయిన లోకల్బోర్డు పరిపాలనము స్వయముగనే చేసికొన వలయునని కోరుచున్నట్లు విశదమగు చున్నది. ఇట్టి కౌశల్యము గనబడిన పిదప ప్రభుత్వము సభ్యుల నెన్నుకొనుహక్కు ప్రసాదించుటకు సిద్ధమయి యున్నది.

వరంగల్లు జిల్లా నాగరికత చెందిన మండలము. ఈ మండలమునకు దరిగలుగుంటూరు, కృష్ణా, గోదావరి మున్నగు బ్రిటిషు ప్రాంతపు మండలములు గలవు. ఆ యా లోకల్బోర్డు పరిపాలనము ప్రజాధీన మందున్నది. ఈ జిల్లాయొక్క విద్యాపరిస్థితులు ఇతర జిల్లాలకన్న బాగుగనున్నవి. ఈ జిల్లాలలో సుమారు ౧౦౦ గురు న్యాయవాదులును, ౧౫ గురు పట్టభద్రులును గలరు. ఇన్నట మెట్రిక్యులేషను పరీక్షయందు కృతార్థులైన వారు వందల కొలది గలరు. మాతృభాషా ప్రాయ చదువవచ్చిన వారు అసంఖ్యాకులు గలరు. ఇట్టి యెడ వరంగల్లు జిల్లాలో లోకల్బోర్డు సభ పరిపాలనమునకు (౯) గురు అనధికార సభ్యులు దొరకుదురనుట నిస్సందేహము.

వరంగల్లుజిల్లా ప్రజలు ౯ గురు యోగ్యమయిన, విద్యాధికులగు సభ్యుల పేషుచేయ గలరని దృఢపరచుటకు సిద్ధముగ నున్నది. లోకల్బోర్డును, పురపాలక సంఘమును, ప్రజలకిచ్చిన, శాఖా వ్యవహారములు తగువిధముగ నెరవేర్పగలరు.

ఇంతవరకు లోకల్బోర్డు సంఘ కార్యదర్శి జిల్లా మదద్గారుండును. వారికి తీరిక కలుగదు. అధ్యక్షులు జిల్లాధికారి. బోర్డునందు సగము సభ్యులు అనధికారులుండగ వీని రెండిటిలో ఒకదాని పైనను అనధికార సభ్యుడు ఎన్నుకొన బడుట అవసరము. లేనిచో అధికారేతర సభ్యులుండుట నిష్ప్రయోజనము. సకాలమునకు సభ జరుగ నేరదు. విషయములత్వరగా విచారింప బడవు. ఆదాయ వ్యయము గూర్చి సరకు గొన బడదు. జరుగవలసిన పనిగూర్చి యోచింప బడదు.

లోకల్బోర్డు గ్రామము లందుండు భూస్వాములచే (పట్టెదారులు) వసూలు చేయబడు చున్నది. మ్యునిసిపలుపన్నులు పురవాసులచే వసూలగును. వీని యుద్దేశములు వివిధములు. కనుక వీనిని వేరుపరచుట ముఖ్యము. లేనిచో పన్ను నిచ్చువాడు గ్రామవాసి లాభము పొందువాడు పురవాసియగును. అందుచే ప్రస్తుతము జిల్లాయందు వీనియొక్క ఆదాయ వ్యయ పట్టికలు వేరు చేయవలయును. ఏదాని ఆదాయమును బట్టి దాని వ్యయముండ వలయును. అవసరమగుచో యెక్కువ పన్నులు వసూలు చేయవచ్చును లేదా వ్యయము తగ్గించవచ్చును.

కనుక విన్నవించున దేమన

ప్రభుత్వ సభయందు జిల్లా విద్యా పరిస్థితులు బాగుగా నున్నవి కాన నైతులకు లోకల్బోర్డు సభల యందు ఎన్నికలహక్కు నొసంగ వలయుననియు, ప్రస్తుతము సంఘ కార్యదర్శి పదవిపై అనధికార సభ్యులనుండి నొకరిని యెన్నుకొను అధికారము ప్రసాదించుటకును ప్రవేశ పెట్టగలరు. ఇంతియకాక లోకల్బోర్డు ఆదాయము మ్యునిసిపలు వ్యయములకు గాను వెచ్చించ గూడదు. మ్యునిసిపలు వ్యవహారములు మ్యునిసిపలు పన్నులచే సరిపుచ్చుకొన వలయును

దీనియొక ప్రతి తెలంగాణ ప్రాంతాధికారికి అందజేయుచు వరంగల్లుజిల్లా ప్రజలకు ఎన్నికల హక్కు నొసంగుటకు గాను ప్రభుత్వ సభవారికి సిఫారసు చేయుటకు విన్నవించు కొనుచున్నాము. ఏలయన తమ పరిపాలనమున లోకల్బోర్డు సంఘములు వృద్ధి చెంది ప్రజలు అధికారము పొందవలయును.

మరియొక ప్రతి లోకల్బోర్డు శాఖ మంత్రి గారికి అందజేయుచు ఈ నాగరికతా కాలమున యోగ్యత కలిగి యున్నందున ప్రజలకు పన్నుల పరిపాలనము నందు పాల్గొనుట కవకాశము కలిగింప వలయుననియు, వరంగల్లు జిల్లా వాసులు అహక్కులు పొందుటకు కాంక్షించుచున్నారు గాన వారికి లోకల్బోర్డు, పురపాలక సంఘములు వారి కొప్పజెప్ప వలయుననియు, ప్రస్తుతము అనధికార సభ్యుల నెన్నుకొను హక్కు నొసంగ వలయుననియు, కార్యదర్శి పదవిపై అధికారేతరసభ్యుని యెన్నుకొను హక్కు సంఘమునకు దయచేయ వలయునని కోరుచున్నాము.

ఇట్లు విన్నవించు,
వరంగల్లు జిల్లా ప్రజలు.

హైదరాబాదు బజారు ధరలు.

కోడూరవు లక్ష్మీనరసయ్యగారు.
వర్తకులు ఉస్మానుగంజి హైదరాబాదు

ధరలన్నియు హాలీలు.
పల్లా— ౧౨౧ సేర్ల తూకం
సేరు—౫౮ తులములు.

(ఆషాఢ శు॥ ౧౦)	ధరలు.
పెద్దకందిపప్పు	రు॥ ౩౭, ౩౯ ౧౦ ౦
చిన్నకందిపప్పు కొత్తవి	౨౯ ౯ ౦
నానక రాంబియ్యము	౨౬—౨౮ వరకు
కాశిపిచోడిబియ్యము	౨౯—౭, ౩౦ ,,
ములాయిమి పలువ చిన్నవి	౨౭—౭, ౨౯ ,,
ఉకుసన్నబియ్యము	౨౬—౨౮ ,,
గవుడబియ్యము	౨౬—౨౬ ,,
పిచోడిబియ్యము	౮౫—౫౦ ,,
ఆరుకోటుబియ్యము	౨౯—౩౦ ,,
రామసాగరాలు పాతవి	౨౬ ౯ ౦
సన్నమిరిచి	౯౦ ౦ ౦
అంకపప్పు	౧౬ ౧౨ ౦
మినుములు	౧౬ ౦ ౦
శనగలు కొత్తవిపరదేశి	౯ ౩ ౦
లంకలు	౧౫ ౧౨ ౦
యర్రిగోధుమలు కొత్తవిదేశి	౨౩—౭, ౨౮ ,,
శరబతిగోధుమలు	౨౮ ౦ ౦
బజాసీగోధుమలు	౩౦ ౨ ౦
మక్కగోధుమలు	౨౩ ౦ ౦
జలాలియగోధుమలు	౨౮—౧౨, ౨౫ ,,
పచ్చజొన్నలు	౧౩ ౦ ౦
ఉల్లిగడ్డ	౧౩ ౦ ౦
నువ్వులు తెల్లవి	౩౯ ౦ ౦
పెసలు పచ్చవి	౨౧ ౯ ౦
గడ్డినువ్వులు	౨౯—౭, ౨౯ ,,
తెల్లవులవలు	౦ ౦ ౦
నల్లవులవలు	౧౮ ౦ ౦
పసుపు	౨౨ ౦ ౦
బెల్లము కొత్తవి	౨౯ ౦ ౦
కరములు కొత్తవి	౨౨—౨౬ ,,
అలుసందలు	౨౫ ౦ ౦
చింతపండు కొత్తవి	౧౬—౧౯ వరకు
కుసుములు	౧౯ ౯ ౦
మెంతులు శేగ౬	౩ ౯ ౦
ఆమిదం శేగ౨	౪౪ ౦ ౦
ధనియాలు శేగ౬	౧౦ ౦ ౦
మంచినూనె శేగ౨	౩౯ ౦ ౦
ఎల్లిగడ్డశేగ౨	౪౪ ౮ ౦
నెయ్యి శేం ౧. శ ౪౦	౫౪ ౦ ౦
నెయ్యి శేం౨ శ ౪౦.	౪౮ ౦ ౦
అల్లం శేగ౨	[illegible] ౦ ౦
[illegible]	[illegible] ౦
[illegible]	[illegible] ౦
[illegible]	[illegible] ౦
[illegible]	[illegible] ౦
[illegible]	[illegible] ౦

No N 45 REG No M. 2185

గోలకొండ పత్రిక.
[illegible] హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

Printed and Published by S. Pratapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn